# నాగాభరణం నవ్వింది



— కావిలిపాటి విజయలక్ష్మి

శ్రావణ శుక్రవారం వజ్రపు పొడి ముక్కు పుడక వరలక్ష్మీమీద పెట్టి పూజ చేసింది వత్సల. వజ్రపు పొడితో ముక్కు పుడక చేయించుకోవాలనే చిరకాల వాంఛ నెరవేరిందిప్పటికి.

సాయంత్రం కొత్తచీర కట్టుకొని, ముక్కు పుడక ముఖానికి అమరిందో లేదో అని, ఒకటికి పదిసార్లు అద్దంలో ముఖం చూచుకొంది. ధగధగా మెరుస్తూంది వజ్రపురాయి. తృప్తిగా నిట్టూర్చింది వత్సల.

ఆమె భర్త బ్యాంకి మేనేజరు. జీతం బాగానే వస్తుంది. వజ్రపు పొడి ముక్కు పుడక చేయించుకుంటానని, అతన్ని పెళ్ళియిన దగ్గరనుంచీ అడుగుతూంది.

"ఎందుకు లెద్దూ! బోలెడు ఖరీదుపోసి చిన్న రాయితో ముక్కు పుడక చేయించుకుంటె, అదెక్కడన్నా జారిపోతే లేనిపోని బాధ" అని ఎప్పటికప్పుడే ఆమెను తప్పించుకుంటూ వచ్చాడతను.

ఇద్దరి పిల్లల తల్లయింది వత్సల. "శ్రావణ లక్ష్మికి మొక్కుకున్నాను, వజ్రాభరణం చేయించి పెడతానని. ఈ సారి బోనస్ నా కివ్వాలి" అని అడిగింది వత్సల భర్తని గారాలుపోతూ.

అతను నవ్వి "నువ్వు వజ్రాల నగలు అడుగుతున్నావనే గవర్నమెంటు బోనసులు తీసేసింది" అన్నాడు.

"ఎలా అన్నా నాకు మూడొందలు కావాలి" బుంగమూతి పెట్టింది వత్సల.

"ఇస్తాలే'' అన్నాడు రామకృష్ణ.

''రేపే ఇవ్వండి. ముందుగా డబ్బు ఇచ్చి పురమాయిస్తే — వరలక్ష్మి పూజనాటికి ఇచ్చేస్తారు'' ఆనందంగా అంది వత్సల.

''ఈ ఊర్లో వజ్రపు నగలెవరు చేస్తారు?''

''మద్రాసు అమ్మకు ఉత్తరం వ్రాసి డబ్బు పంపిస్తాను.''

''అలా చెయ్యి.''

మద్రాసు తల్లికి ఉత్తరం వ్రాసి డబ్బు మనియార్డరు చేసింది వత్సల.

బంధువులు విశాఖ వెళ్తూంటే వారి చేతికి ఈ ముక్కు పుడక మా అమ్మాయి, మీ ఊరి దగ్గరలో ఫలానా ఊర్లో ఉంది ఇవ్వండి'' అని పంపించిందామె తల్లి.

వత్సల ప్రతి సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ఆర్భాటంగా చేసింది వరలక్ష్మి పూజ.

సాయంత్రం భర్త రాగానే కాఫీ కప్పుతో అతనికి ఎదురు వెళ్ళింది.

అతను గలగలా నవ్వి ''వత్సలా జాగ్రత్త మనింట్లో దొంగలు పడతారేమో అని భయంగా వుంది'' అన్నాడు.

''పోండి. మీ మాటలన్నీ అలానే వుంటాయి. నేనేం నగలు దిగేసుకున్నాననీ!'' బుంగమూతిపెట్టి అతనివైపు ఓరగా చూసింది వత్సల.

అతనికి ఎవరన్నా సింపుల్‌గా, ఆడంబరం లేకుండా వుంటే ఇష్టం. అతని అభిప్రాయానికి పూర్తి భిన్నం వత్సల. ఆమెకు నగలన్నా పట్టుచీరలన్నా బలే మోజు. అలంకరించుకోవటం ఇష్టం.

''రాత్రి సినిమా చూడటానికి అంత తయారెందుకు!'' విసుగ్గా అతనంటే ''మీలా నేను బయటకు ఎలా వుంటే అలా బయలు దేరలేను'' వత్సల జవాబు.

సోఫాసెట్టు స్టీలు బీర్వా కొంటానని ఆమె తనను వేధించినప్పుడు ''ట్రాన్సఫర్ల మీద తిరిగేవారం. వద్దు లగేజీతో ఇబ్బందిపడతాం'' అని చాలా రోజులు నచ్చజెప్పి ఇక ఆమె పోరు భరించలేక కొన్నాడు రామకృష్ణ.

ఆమెకలా కోరికలు ఊరుతూనేఉంటాయ్. ఇప్పుడు వజ్రపుపొడి ముక్కు పుడక.

దైవమంటే పిచ్చి నమ్మకం వత్సలకి. ప్రతిదానికీ దేవుడే వున్నాడులెండి. అంటూ ఉంటుంది. ఆఫీసు వేళకి వంట అవ్వాలన్నా దేవుడున్నాడులెండి. అనే భార్యమీద చిరాకుపడతాడు రామకృష్ణ. 'దేవుడు వుండొచ్చు కాని వంటచేసి పెట్టడు త్వరగా కానియ్—ఓరోజు కోరోజు మరీ చాదస్తం ఎక్కువైపోతూంది. అంటూ.

ఆ రోజు అలానే ఉదయం నుంచీ వత్సలను తొందరచేస్తున్నాడు. ఆఫీసు ఇనస్పెక్షను వుంది. వంట తొమ్మిదింటికే అయిపోవాలంటూ.

అవ్వాళ శుక్రవారం. ప్రతి శుక్రవారం తలకు స్నానంచేసి మహాలక్ష్మి పూజచేస్తుంది వత్సల. గబగబా స్నానం పూజా వంటా అన్నీ చేసి భర్తను ఆఫీసుకి పంపించాక ముఖం అద్దంలో చూసుకుంది. ముక్కు-పుడక పొడి రాలిపోయింది. పొడి స్థానంలో పుడక ఉంది. ఆమె గుండె గుభిల్లుమంది. శుక్రవారం రోజు వజ్రపుపొడి నేలరాలింది. అది ఒక బాధ. భర్తచేత చీవాట్లు తినాలి రెండవ

బాధ.

ఇల్లంతా పిచ్చెత్తినట్లు వెతికింది. కనుపించలా. చివరికి దేముడి పటం ందు విల్చుని వెంకటరమణమూర్తీ. నీకు పలం కర్పూరం వెలిగిస్తాను. వజ్రపుపొడి ద కితే. అవి మ్రొక్కుకుని మళ్ళీ వెతికింది.

కాని దొరకలేదు.

కుర్చీలో కూలబడి శూన్యంలోకి గాస్తూ ఆలోచిస్తూంది. పనిమనిషి తొమ్మిది ంటల దాకా ఉంది. అదే తీసి వుంటుంది. అ నిశ్చయానికి వచ్చింది.

సాధారణంగా ప్రతివాళ్ళు ఇలా ఆలోచిస్తారు. ఏ వస్తువు పోయినా, లే కనుపించకపోయినా ముందుగా వాళ్ళ దృ ప్రసరించేది. కూటికి గడవక కూలికి కు రే పని వాళ్ళమీద. వాళ్ళకి డబ్బు లేదు కను దరిద్ర బాధచేత పీడింపబడుతూ వుంటారు కనుక. వాళ్ళే కక్కుర్తిపడతారని.

మధ్యాహ్నం పనిమనిషి రాగానే": కాలూ నీకు వజ్రపు పొడి దొరికిందే!" అని డిగింది వత్సల.

అది కంగారు పడిపోతూ. "అం ఏటం డమ్మగారూ!" అని అడిగింది.


"వేమ చేయించుకున్నాను కదె ముక్కుపుడక." అని వత్సల అనేసరికి ఆమె ముక్కు బోసిగా వుండటం చూసిన నూకాలు' లమ్మో ముక్కురారం పూట ఎటమ్మ ఇలా యింది! ఐతే ఎలా పడిపోనాదంటమ్మగోర ! సీల జారిపోయిందా!" అని అడిగింది.

"పీ ముఖం పొడిజారిపోయింద డీ! నీకు దొరికితే ఇచ్చెయ్."

నవ్వి. "నానేటి సేసుకుంటాన గాజు రాయి. నాకెందుకు! దొరికితే ఇచ్చె య్యనా!" అంది.

దాని విలువ చెబితే. ఒకవేళ ఇప్పుడు దొరికినా అది పట్టుకుపోతుందేమో నే అనుమానంతో 'గాజురాయేలే. కాని క్రవారం కదే అందుకని బాధగావుంది. గద ం చిమ్మేప్పుడు జాగ్రత్తగా చూడు. అయ్య రి దగ్గర నోరు జారేవు సుమా! దేవుడి యవలన దొరికితే కంసాలి దుకాణానికి అజ యి చేత పంపిస్తాను ముక్కుపుడక. పా అతికించెయ్యొచ్చు' అంది వత్సల గబగ .

'విజవేనండమ్మా. సుక్కు ర ఓటి. అయ్యగోరికి వంటో బాగోనేదో, ఎతుకు తానులెండి.' అని చీపురు చేతిలో తీసుకుంది



నూకాలు.

గంటకుపైగా జాగ్రత్తగా ప్రతి అడుగూ చూస్తూ గదులు తుడిచింది నూకాలు. పొడి దొరికితే అది అమ్మగారికిచ్చి, నాకో పాత కోక ఇవ్వండి, అని అడగాలని దాని ఆలోచన.

కాని కనిపించలేదు నూకాలుకి వజ్రపు రాయి.

అది పనిలోంచి వెళిపోతుంటే 'అయ్యగారి దగ్గర నోరు జారేవు సుమా! వజ్రపు పొడి పోయిందని!' అని హెచ్చరించింది వత్సల, మరోసారి.

'దానికేటమ్మగోరు. అంత ఏడ్పి ముఖం వాచబెట్టుకున్నారు?' నాసేతికివ్వండి ముక్కుపుడక. నాకు తెలిసిన కంసాలోడున్నాడు మాయామర్మం లేనోడు ఆడిచేత సేయించి స్తాను నిమిసంలో. పొడి అర్ధరూపాయి. కూలి అర్ధరూపాయి ఇవ్వండి అంది. నూకాలు వత్సలను ఉత్తఅమాయకురాలను చూసినట్లు చూసి నవ్వుతూ.

'రేపు చూద్దాంలే నువ్వెళ్ళు' అని దాన్ని పంపించేసి, పెట్లో దాచిన పాత ముక్కుపుడక పెట్టుకుంది. ఒకవేళ రామకృష్ణ ముక్కుపుడక తీసేశావేం? అని ప్రశ్నిస్తే 'నీరు దిగుతుందని పెట్లో దాచాను' అని చెప్పాలనుకుంది.

కాని రామకృష్ణ ఆమెను ఏమీ అడగలేదు. అసలు ఆమె ముక్కుపుడక మార్చినట్లు గమనించనేలేదు. భోజనం అయ్యేక చాలా రాత్రి దాకా కాయితాలు చూసుకుంటూ కూర్చుని ఉదయం ఆలశ్యంగా లేచి మళ్ళీ ఆదరా బాదరా తయారయి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

హమ్మయ్య అని గుండెలమీద చెయ్యుంచుకుంది వత్సల.

మళ్ళీ ఆలోచన. వజ్రపుపొడి ఎక్కడ రాలిపోయింది? తాను ఇల్లు దాటి ఎక్కడికీ వెళ్ళలేదు. భగవాన్ 'మూడువందల రూపాయల ఖరీదు చేసే రాయి' అదీ కాక శుక్రవారంపూట పోయింది. 'రాత్రంతా రామకృష్ణ ఖణేల్ ఖణేల్‌మని దగ్గుతున్నాడు. ఆ దగ్గు టి. బి.లోకి దించ వద్దు వద్దు' అని ఆ ఆలోచన భరించలేని దానిలా కనులు మూసుకుంది వత్సల.

ఆ ఊర్లో ఒక శివాలయముంది. ఆ శివ పార్వతులకు మొక్కితే ఆపదలు తీరుతాయని ఆ ఊరి ప్రజలనుకోవడం వింది. తా మా ఊరు వచ్చి సంవత్సరం అయ్యింది. ఈ సంవత్సరం కాలంలో చాలాసార్లు వెళ్ళింది శివాలయానికి. ఊరిప్రజకు ఎంత నమ్మకమైన దేవుడైనా. అతనికిగాని పార్వతికి కాని ఎటువంటి అలంకరణలూ, ఆభరణాలూ లేవు.

పరిపరి విధాల ఆలోచిస్తూన్న వత్సల దృష్టికి ఆ దేవుడు వచ్చాడు. వెంటనే మొక్కేసింది. పదిరూపాయల కాయితం రుమాలుతో మీదికట్టింది, నా వజ్రపురాయి దొరికితే నీకు వెండి నాగాభరణం చేయిస్తాను అని.

అన్యమనస్కంగా అన్నం కంచంముందు కూర్చున్న వత్సలకు పాలు పెరుగూ దాచుకునే బీర్వాక్రింద ఏదో మినుకు మినుకు మని మెరుస్తూ కనుపించింది. చప్పున లేచి బీర్వాక్రిందకు చెయ్యి చాచి తీసింది వజ్రపుపొడి.

ఆమెకు శంకరుడిమీద అపారమైన నమ్మకం కుదిరిపోయింది. నీకు నాగాభరణం

చేయిస్తాను అంది దృఢంగా.

మరి ఆలశ్యం చెయ్యకుండా సాయ త్రం స్కూలునుంచి ఆమె పెద్దకొడుకు హ బు రాగానే మూకాలుతో అతని ముక్కు డక ఇచ్చి కంసాలికొట్టుకు పంపించింది. ఈ విషయం నాన్నగారికి చెప్పకుమీ తి తారు అని కొడుకుని హెచ్చరించింది.

వెళ్లేముందు అతన్ని లోపలికి పిల్చి నెమ్మదిగా "చూడు జాగ్రత్తసుమా! క సాలి పొడి మార్చేస్తాడు. అతను పొడి తికే దాకా నువ్వు వాడిదగ్గరే వుండు'' అని చెప్పి కంసాలికి ఇచ్చేకూలి కాక అతనికి మా చూడు అవి రూపాయి ఇచ్చింది.

హుషారుగా వెళ్లాడు హరిబాబు.

రాత్రి ఏడుగంటల వేళ తలుపు ంది మూకాలు 'అమ్మగారూ!' అని పిలుస్తూ

అప్పుడే ఇంటికి వచ్చిన రా కృష్ణ బట్టలు మార్చుకుంటున్నాడు.

తలుపుతెరిచి 'అబ్బాయి ఎటెళ్లాడు' అని అడిగింది వత్సల.మూకాలి చేతిలోని కా తం పొట్లాం తీసుకుంటూ.

పిలిమూకెళ్లి పోయారండి అని ఇ మో చెప్పబోయిన మూకాల్ని సర్లే వెళ్లు అని తలుపువేసేసి వంటయింట్లోకివచ్చి కా తం పొట్లంవిప్పి ముక్కుపుడక చూ స ని తృప్తిగా నిట్టూర్చి. మళ్లీ పాతముక్కు డక తీసి వజ్రపుపొడిది కొత్తది ముక్కున పెట్టు కుంది.

'మూకాలు వచ్చినట్లుంది?'అన్నాడు త్సల ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసి, ఆమె చేతిలో కాఫీగ్లాసు అందుకుంటూ రామ కృష్ణ.

'ఔను. ఇడ్లీమూక తెమ్మన్నాను. యం త్రం డబ్బు ఇచ్చిపంపితే ఇప్పుడు తె ంది. రేపు ఆదివారం కదా! టిఫిను చేద్దా ని.' తడుముకోకుండా చెప్పేసింది వత్సల.


'రేపు ఉదయం నేను వైజాగ్ వెళ మను కుంటున్నాను. ఈ దగ్గేమిటో బా లేదు. స్పెషలిస్టు ఒకాయన ఉన్నాడట. చెకప్ చేయించుకోవాలి.'

'నిజమే వెళ్లండి. ఉదయం స్సుకి వెళ్తారా? నేనుకూడా రానా?'

'నువ్వెందుకు? మళ్లీ సాయంత్ర వచ్చే స్తాలే.'

మర్నాడు ఉదయం విశాఖ ళ్ళాడు రామకృష్ణ.

వజ్రపుపొడి దొరికింది కాని, దేవుడి




నాగాభరణం ఎలా చేయించాలా? అని ఆలోచనలో పడిపోయింది వత్సల.

కొబ్బరికాయ, కర్పూరం, అభిషేకం పూజ అంటే రామకృష్ణ అంగీకరిస్తాడు కాని పెద్ద మొత్తంలో దేవుడికి అలంకరణ చేయిస్తానంటే అంగీకరించడు ఎలా? అని ఆలోచిస్తూ తల పగులగొట్టు కుంటుంది వత్సల.

తప్పక చేయిస్తాను స్వామీ. ఆలస్యమవుతున్నందుకు నన్ను అపార్థం చేసుకోకు. అని దేవాలయానికి వెళ్లినప్పుడల్లా చెంపలు వేసుకుని చేతులు కట్టుకుని నిల్చుంటూంది వత్సల.

* * *

రామకృష్ణ ఆరోగ్యం కుదుట పడింది. ఓరోజు రాత్రి అతని మంచంమీద కూర్చుని అతని క్రాపు చేత్తో సవరిస్తూ 'నేను దేవుడికి మొక్కుకున్నానండి.' అంది వత్సల.

'ఎందుకు?నీకోరిక తీర్చేశాడేమిటిదేవుడు? కొంపదీసి' అన్నాడు రామకృష్ణ నవ్వుతూ.

'తీర్చేశాడు. మీ ఆరోగ్యం చక్కబడితే ఈ ఊరిదేవుడికి నాగాభరణం చేయిస్తానని మొక్కుకున్నాను.'

'ప్చ్! నీ మొక్కులవలన కాదు నా ఆరోగ్యం చక్కబడింది. మందుల వలన. ఎంత ఖర్చయిందో తెలుసా? వెయ్యిరూపాయలపైన అయ్యింది. లోను తెచ్చాను. ఏమిటి దేవుడికి నాగాభరణం ఇత్తడిదా. వెండా, బంగారమా ఏమిటి చేయిస్తానని మొక్కుకున్నావ్?' అన్నాడు చిరాగ్గా భార్య వైపుచూస్తూ.

'వెండిదండీ! బంగారం అని మొక్కడానికి నేనంత తెలివితక్కువ దాననా?'

'మహా తెలివయిన దానవుగాని. నీ కివ్వటానికి నాదగ్గర పైసాలేదు. నీ మొక్కు ఎలా చెల్లించు కుంటావో నాకు తెలియదు. ఇటుపైన ఇలా వెర్రివెర్రి వేషాలువెయ్యకు. అదే పోయిందిలే ని ఊరకుంటూంటే అనీ దేముడూ నువ్వూ పిచ్చిలావైపోతూంది.మడి తడీ అని వంట పాడుచేస్తున్నావు. మడి అంటే శుభ్రత అనితెలియదు నీకు. ఛి. ఛి. నా ఖర్మకొద్దీ దొరికావు'అంటూ చిరాకు పడిపోయాడు రామకృష్ణ.

అతని అభిమానం తెలుసుకున్న వత్సల దిగులుపడి పోయింది. దేవుడి మొక్కు చెల్లించలేనని అలా తెల్లవార్లూ సరిగా నిద్ర పోకుండా ఆలోచించిన వత్సలకు ఒకమెరుపు లాంటి ఆలోచన వచ్చింది.


దేవుడికి నాగాభరణం చేయిస్తానని భక్తులదగ్గర డబ్బు వసూలు చేస్తుంది. ఇదీ ఆమె నిర్ణయం.

ఈ నిర్ణయం ఆమె రామకృష్ణకు చెప్పలేదు.

వారం తిరిగేసరికి ఫలానా ఆఫీసర్ రామకృష్ణగారి భార్య దేవుడికి వెండి నాగాభరణం చేయిస్తుందట అని భక్తులు అనుకొనే వారందరూ అనుకొని ఎవరికి తోచినడబ్బు వారు వత్సలకివ్వమని ఆలయ పూజారికి ఇవ్వటం మొదలుపెట్టారు. అతను వత్సలకి ఇస్తూ వచ్చాడు.

నాగాభరణం చెయ్యటానికి ఆర్డరు ఇవ్వటానికి పట్నం వెళ్లాలని అనుకున్న వత్సల రామకృష్ణకు చెప్పేసింది. తాను నాగాభరణానికి కావాల్సిన డబ్బు ఎలా వసూలుచేసిందో.

అతను మండిపడ్డాడు. 'అందర్నీ పీడించి ఆ నగ దేవునికి చేయించకపోతే ఏం? నీకు బుద్ధిలేదు.' అని అనవలసిన మాటలన్నీ అని




'ఎలానో తగలడు. నా మర్యాద తీసేశావు చందాలెత్తి' అన్నాడు.

ఆమె కిమ్మనలేదు. అతని మందలింపులకు అలవాటు పడిపోయిన ఆమె అవంతగా పట్టించుకొనటం మానేసింది.

నా గా భ ర ణా ని కి కొలతలు తీయించి పట్నంలో ఏషాపు పెద్దదో, ఎవరు గ్యారంటీగా చెయ్యగలరో అడ్రసు సేకరించింది.

తలదువ్వి చీర కట్టుకుని బేగ్ సర్దుకొని ముఖాన తిలకం దిద్దుకుంటూ అద్దంలోముక్కుపుడక ప్రతిబింబాన్ని చూపింది. మెరుపు తగ్గినట్లు అనిపించింది.

చప్పున ఓ అనుమానం. ఈ ఊరి కంసాలి పొడి మార్చేశాడేమో.

సరి ఎలాగూ పట్నం వెళుతున్నాను. అక్కడ చూపించవచ్చు.తాను ఈ పనులన్నీ చేయించగలదా? తనను మోసగిస్తారేమో? మరో అనుమానం.

రామకృష్ణను రమ్మంటే? అతనువస్తాడా? అప్పటి ప్రయాణం ఆగింది.

ఆ రాత్రి బ్రతిమలాడింది అతన్ని. ఒక వేళ షాపువాళ్ళు తనను మోసగిస్తే వూరివారందరి దగ్గరా మాటతినాలి అంది.

ఇలాటి పనులు ఇంకెప్పుడూ చెయ్యనని ఆమెమాట ఇచ్చినతర్వాత ఆమెతో ప్రయాణమయ్యాడు రామకృష్ణ.

నాగాభరణానికి ఆర్డరిచ్చాక, ఇది వజ్రపు పొడి అవునోకాదో ఓసారి ఇక్కడ కనుక్కోవాలి. అంది వత్సల ముక్కుమీద వేలుంచుకొని రామకృష్ణతో నెమ్మదిగా.

'ఎందుకు? అనవసరం.' అన్నాడతను.

పొడి మెరుపు తగ్గింది నాకు అనుమానంగా వుంది.

సరె పద. అని ఆ బంగారు షాపు ఓనరు చెప్పిన దుకాణానికి వెళ్ళారు వత్సలా రామకృష్ణా.

పొడి తీపి డస్కు సొరుగులో చెయ్యి పోనిచ్చి, మళ్ళీ ఆ చెయ్యి బయటకు తీసి పొడెలా పరీక్షించాలో అలానే పరీక్షించి, నవ్వి సార్ ఇది మామూలు డైమెండ్. వజ్రం కాదు, అన్నాడతను.

వత్సల గుండె గుభిల్లుమంది. రామకృష్ణ తెల్లబోయి ఇంత మోసమా! అనుకొని. మరొకసారి చూడండి అన్నాడు షరాబుతో.

లేదుసార్, ఇది మామూలు మంచిరకం రాయి. అంతే అని మళ్ళీ ముక్కుపుడకలో బిగించాడు. ఆ రాయిని.

ఇహ లాభం లేదని, తను నూకాలుద్వారా, ముక్కుపుడక బాగుచేయించిన విషయం రామకృష్ణకుచెప్పి మరి రెండు చీవాట్లుతిందివత్సల.

* * *

నూకాలు తీసుకువచ్చిన షరాబు పడిపడి దండాలు పెట్టాడు రామకృష్ణకు. తాను చాలా పేదవాణ్ణనీ, మర్యాదగా బ్రతికినవాణ్ణనీ, తనలాంటి దొంగపనులు ఎప్పుడూ చెయ్యలేదనీ ఊళ్ళోవాళ్ళెవరినన్నా తన విషయం అడిగి తెలుసుకోమనీ, ఎంతో వేడుకున్నాడు.

రామకృష్ణ భార్యమీద ఉన్న కోపం అంతా షరాబుమీద వెలిపేసి, 'ఆ పొడిఖరీదు మూడు వందలు.' డబ్బో, లేక దాచిన పొడో, తెచ్చియియ్యి, సాయంత్రం లోపల. లేకపోతే పోలీసు రిపోర్టిస్తాను.' అన్నాడు ఖచ్చితంగా.

తలవంచి ఇంటికి వెళిపోయాడు షరాబు. పూట గడవటం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో. తానెలా ఇవ్వగలడు మూడువందలు? ఆ డబ్బు తాను ఇవ్వకపోతే ఆ ఆఫీసరు తనకు విధించబోయే శిక్ష భయంకరంగా అవమానంగా కనులముందు కదలాడుతూంటే. ఇల్లు చేరి భార్యతో కలిపి ఆలోచించాడు.

తామున్న తాటాకుల కొంప. ప్రస్తుతానికి స్వాధీనతఖా షావుకారికి పెట్టి, మూడు వందలు తెచ్చి, రామకృష్ణకిచ్చి కనుల పీరు నింపుకున్నాడు పేద షరాబు.

వజ్రపు పొడి వీడే దొంగిలించి అమ్ముకున్నాడు లేకపోతే. డబ్బు ఇంత త్వరగా ఇస్తాడా! అనుకున్నారు. రామకృష్ణా వత్సలా.

దొంగరాస్కెల్-వదిలిపెట్టారేమిటి నాన్నా పోలీసులకి అప్పగించండి, అన్నాడు. రామకృష్ణ కొడుకు హరిబాబు.

పోన్లె వాణ్ణెందుకు ఇబ్బంది పెట్టడం డబ్బు యిచ్చేశాడుగదా! అని నవ్వేశాడు రామకృష్ణ.

మళ్లీ వజ్రపుపొడి ముక్కుపుడక చేయించుకోవాలని పట్నం వెళ్లింది వత్సల.

* * *

ఆ రోజు దీపావళి. కలిగిన ఇళ్లన్నీ కలకలలాడుతున్నాయి దివ్వెల తోరణాలతో.

ఉదయం నుంచీ సన్నగా వదలని వర్షం. వీధి అరుగుల నిండా దీపాల ప్రమిదలు పేర్చింది వత్సల. ఆమె కట్టుకున్న పట్టుచీర జరీచీర పువ్వులు మెరుస్తున్నాయ్. ఆమె ముక్కునవున్న వజ్రపుపొడి మెరుస్తుంది. పేదవాడి కడుపు ఆకలిమంటలా.

పట్నం షాపులో ఉద్యోగం చేసే షరాబు తాను ముక్తిగా, చాకచక్యంగా మోసగించి సంపాయించిన మూడువందల రూపాయలతో ఘనంగా దీపావళి పండుగ జరుపుకుంటున్నాడు.

ఇల్లు తనఖాపెట్టిన, షరాబు మునసబుగారి గొడ్లపాకలో. ఒలిపిరికి కురిపిన వానకే తడిపిన బట్టలతో చలితో, ఆ రోజు బత్తానికిలేక ఆకలితో. ముడుచుకు కూర్చుని మునసబుగారింట్లో వెలిగే దీపాలవైపు చూస్తున్నాడు నైరాశ్యంగా.

షరాబు భార్య పవిటచాటున గిన్నె పెట్టుకొని పాకలోకివచ్చి .... మునసబు పెళ్ళాం అన్నవిచ్చింది. రండి తిందాం అంది.

వాళ్ళచేతి అన్నవా! ....

ఆ. ప్రాణం పోతూంటె. ఇంకా కులవేటి? రండి అందామె.

రామకృష్ణను తిట్టబోయి. 'పేదవాడికోపం పెదవికి చేటు.' ఎవరన్నా విని అతనికి చెప్పగలరని కోపాన్ని అణచుకున్నాడు షరాబు.

శివుని కంఠాన్న చుట్టుకుని మెరిసిపోతున్న నాగాభరణం పగలబడి నవ్వుతూంది. దీపాల కాంతిలో. □